

ఆర్మూర్‌లో సిబ్బంది వివరాలు పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి వినోద్‌కుమార్



మాక్లూర్ పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది



మాదాపూర్‌లో పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఎన్నికల సిబ్బంది

# పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- సిబ్బందికి సామగ్రి పంపిణీ
- పోలింగ్ కేంద్రాలకు చేరిన ఎన్నికల సిబ్బంది

నందిపేట్, నవంబర్ 29 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం నిర్వహించనున్న పోలింగ్‌కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. నందిపేట్, డొంకేశ్వర్ మండలాల్లో బుధవారం పోలింగ్ అధికారులు సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. నందిపేట్‌లో 41,298 మంది ఓటర్లు ఉన్నారని, 44 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. 268 మంది పోలింగ్ సిబ్బంది, 147 మంది కేంద్ర రాష్ట్ర బలగాలు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. డొంకేశ్వర్‌లో 16459 మంది ఓటర్లున్నారు. 19 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 44 మంది పోలింగ్ సిబ్బంది, 57 మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు. వారికి పోలింగ్ కేంద్రాల్లో వసతులు, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## ఎన్నికల సమగ్రి పంపిణీ

ఆర్మూర్‌టౌన్, నవబంబర్29: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం నిర్వహించనున్న పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి వినోద్‌కుమార్ తెలిపారు. ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సామగ్రి పంపిణీ కేంద్రం ఏర్పాటు చేశారు. పోలింగ్ అధికారులకు సమాగ్రిని అందజేశారు. నియెజకవర్గంలో మొత్తం 217 పోలింగ్ కేంద్రాల ద్వారా 2,10,217 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకోనున్నారు. పీవోలు, ఏపీవోలు ఎన్నికల సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లారు. మొత్తం 59 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటిలో పటిష్ట బందోస్తు ఏర్పాటుచేశారు. మొత్తం 1050 మంది పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. 217 పీవోలు, 217 ఏపీవోలు, 434 ఇతర సిబ్బంది విధుల్లో పాల్గొనున్నారు. మొత్తం 21రూట్లలో ఎన్నికల అధికారులు తరలి వెళ్లారు. అన్ని రూట్లలోని పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది బస్సుల్లో తరలివెళ్లారు.

## మాక్లూర్ మండలంలో 41 పోలింగ్ కేంద్రాలు

మాక్లూర్, నవంబర్29: మండంలోని ఆయా గ్రామాల్లో 41ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు గిర్దావార్ షఫీ తెలిపారు. అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రాలనికి ఆరుగురు అధికారుల చొప్పున 246 మంది ప్రభుత్వ ఉద్యోగులు మండలంలో విధులు నిర్వహించనున్నారు. వారితో పాటు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ పోలీసులు ఎన్నికల బందోబస్తులో పాల్గొంటున్నారని అన్నారు. మండల రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, బీఎల్‌వోలు కూడా ఎన్నికల విధుల్లో పాల్గొంటారని అన్నారు. వారికి పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. మానిక్‌బండార్‌లో మోడల్ పోలింగ్ కేంద్రం, గొట్టుముక్కలలో మహిళా పోలింగ్ కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

మాక్లూర్ మండలంలోని మాదాపూర్ తదితరు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకున్నారు. పోలీసులు, జీపీ కార్యదర్శి, గ్రామ స్థాయి అధికారులు ఉన్నారు. పోలింగ్ సిబ్బందికి గ్రామస్థాయి అధికారులు ఏర్పాట్లు చేశారు.

## ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దు

మాక్లూర్, నవంబర్ 29: ఎవరూ ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని ఎస్సై సుధీర్ రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు లబ్ధి పొందడానికి కుల, మత విబేధాలు సృష్టించి ప్రజల్లో అభద్రతా భావం కల్పించాలని ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు గానీ, మతపరంగా రెచ్చగొట్టే పోస్టర్లను గానీ ఏర్పాటు చేసినా, సోషల్‌మీడియాలో పోస్ట్ చేసినా ప్రజలు పట్టించుకోవద్దని కోరారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి




పోలీసు అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

## కలెక్టర్ రాజీవ్‌గాంధీ

ఆర్మూర్, నవంబర్29: అసెంబ్లీ ఎన్నికలను ఎన్నికల అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్నికల సామగ్రి పంపిణీని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఉదయం 7 గంటల లోపల మాక్ పోలింగ్ పూర్తి చేసి సిద్ధంగా ఉండాలన్నారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ నిర్వహించాలన్నారు.

**అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలి**

ఎన్నికల సిబ్బంది వెళ్లే రూట్లలో బస్సులను ఏసీపీ జగదీశ్ చందర్ పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని ఏసీపీ తెలిపారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలోకి పార్టీల నాయకులను అనుమతించవద్దన్నారు. ఎప్పటికప్పుడు ఉన్నతాఅధికారులకు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ వివరాలు అందించాలన్నారు. ప్రజలు ప్రశాంతంగా పోలింగ్ కేంద్రాల్లో వేళ్లి ఓటు వేసి రావాలన్నారు.



ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో బస్సులను పరిశీలిస్తున్న ఏసీపీ జగదీశ్‌చందర్

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# ఓటర్లను ఆకట్టుకునేలా పోలింగ్ కేంద్రాలు

నందిపేట్, నవంబర్ 29 : ఓటర్లను ఆకట్టుకునే విధంగా అధికారులు పోలింగ్ కేంద్రాలను ముస్తాబు చేశారు. పోలింగ్ కేంద్రం బయట స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి ఓటుకున్న ప్రాధాన్యతను వివరిస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఓటును వినియోగించుకోవడం ప్రతిఒక్కరి ప్రాథమిక హక్కు అని వివరిస్తూ ఫ్లెక్సీలను కట్టారు. చుట్టూ మామిడి ఆకులు, కొబ్బరి మామిడి ఆకులతో పచ్చదనం ఉట్టిపడేలా ముస్తాబు చేశారు. ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని పేర్కొంటూ నినాదాలు ఫ్లెక్సీలపై ముద్రించారు. నందిపేట్ ఉర్దూ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన మహిళా పోలింగ్ కేంద్రం, డొంకేశ్వర్‌లో ఏర్పాటు చేసిన మహిళా పోలింగ్ కేంద్రాలను పచ్చని తోరణాలతో అందంగా తీర్చిదిద్దారు.




డొంకేశ్వర్‌లో ముస్తాబు చేసిన మహిళా పోలింగ్ కేంద్రం




మాక్లూర్ మండలం గొట్టుముక్కలలో మహిళా పోలింగ్ కేంద్రం